# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 16, మార్చి 2026




# జిల్లాలో చెరువుల పునరుజ్జీవ పనులు

**✪ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార దీపక్**

నస్పూర్, మార్చి 15, ప్రభాతవార్త

జిల్లాలో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా చెరువుల పునరుజ్జీవ పనులు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువుల పునరుజ్జీవ పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువు పునరుజ్జీవ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెరువులలో నీళ్లు నిండేలా చెరువులకు పూర్వ వైభవం కల్పించేలా ప్రభుత్వం పునరుజ్జీవ చర్యలు చేపడుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధం, త్రాగునీరు, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పరిష్కరించే విధంగా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం వెనుకాడేది లేదు

**✪ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు**

లక్షెట్టిపేట, మార్చి 15, ప్రభాతవార్త



పట్టణ అభివృద్ధి కోసం వెనుకాడేది లేదని, ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో అమృత పథకం ద్వారా ఇటిక్యాల చెరువు పునరుజ్జీవ పనులకు ఆదివారం రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అభివృద్ధి కోసం వెనుకాడేది లేదు అని స్పష్టం చేశారు. దాదాపు మూడు కోట్ల 14 లక్షలతో ఇటిక్యాల చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తానని అన్నారు. మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో భాగంగా చేయనున్న 80 ఫీట్ల రోడ్డులో ఎలాంటి తగ్గింపు లేదు అని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ఈ విషయంలో నన్ను ఎవరు ఏమనుకున్నా పరవాలేదు. కానీ రాబోవు 3 తరాల వారు నన్ను గుర్తిస్తారు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి వెంకట స్వామి గౌడ్, కౌన్సిలర్లు, సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

**✶ జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు**

– తాండూర్, మార్చి 15, ప్రభాతవార్త :

2లో..





# ఘనంగా శ్రీ పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం

మంచిర్యాల, మార్చి 15, ప్రభాతవార్త

జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త సమాజ సేవకులు చందూరి మహేందర్ రాగా, ఈ సమావేశంలో స్థానిక స్థానికేతర కవులు హాజరై తమ కవిత గానాన్ని చేశారు. పద్యము వచనము గేయము ద్వారా శ్రీ పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ పరాభవం అంటే పర అంటే బయట, ఉన్నతి అభవ అంటే లయము, అంతము మనలోని అహంకారము ద్వేషము లోబము నెగిటివ్ భావాలను అంతమయ్యే కాలమని, మనలోని లోపాలను గుర్తించి ఆత్మ పరిశీలన చేసుకొని సద్గుణాలతో నడవడం అని, ఇది మిగతా 2లో..

## క్యాతన్‌పల్లి ప్రజాతీర్పును గౌరవించి

# చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలి

– క్యాతన్‌పల్లి,మార్చి 15, ప్రభాతవార్త



2లో..

## పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

**తాండూర్, మార్చి 15, ప్రభాతవార్త :**

గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం బోయపల్లి గ్రామపంచాయతీ కి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి డిపిఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పరిసరాలు, మురికి కాలువలు నిరంతరం పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. డ్రై వేస్ట్ ఎక్కడ కనిపించకుండా చూడాలని, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్డు కు తరలించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని సూచించారు. పారిశుద్ధ కార్మికుల సేవలు మరువలేనివన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పిపిఈ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ అనిల్ కుమార్, సర్పంచ్ శంకరమ్మ, ఉప సర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి సంధ్య, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం

(మొదటిపేజీ తరువాయి)

ఓటమి సంవత్సరం కాదు స్వీయ మార్పు సంవత్సరమని, బలహీనతలపై విజయం సాధించే ఈ కాలం పరాభవనామ సంవత్సరం కాలం అని వివరించారు. ఉగాది అంటే యుగ ఆది బ్రహ్మదేవుడు సృష్టిని ఈ రోజే ప్రారంభించాడని వేదాలను అపహరించిన సోమకాసురుని సంహరించి ఈ రోజున వేదాలను ప్రారంభించాడని ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ మానవ సేవే మాధవ సేవగా అందరు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని తమ స్వార్థ ప్రయోజనాల కొరకు రక్తానికి రక్తం ప్రాణానికి ప్రాణం అనే విధంగా తమ ఆధిపత్యం చెలాయించే దుష్ట ఆలోచనల దాడులు ఆపి ప్రపంచ శాంతిని పర్యావరణాన్ని, ప్రకృతి వనరులను కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులందరిని సమితి పక్షాన ఉగాది పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుబ్బాయమ్మ, మహిళా కార్యదర్శి అడ్డగూరి శ్రీలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, బెల్లాల సుగుణాకర్, పెంచాల శ్రీనివాస్, ఘనపురం సంతోష్, భూపతి సంతోష్, సభాసమన్వ కర్త నోముల చంద్రశేఖర్, బ్రహ్మయ్యాచార్య తదితర కవులు పాల్గొన్నారు.

## మల్టీ స్పెషలిటీ ఆసుపత్రిని సందర్శించిన మోహన్‌రావు పాటిల్

**భైంసా, మార్చి 15, ప్రభాతవార్త:**



స్థానిక భైంసా పట్టణంలో డాక్టర్ కాశీనాథ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుకల్లో ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిని సందర్శించి, యాజమాన్యానికి, వైద్య బృందానికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భైంసా వంటి ప్రాంతాల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన ఆసుపత్రులు అందుబాటులోకి రావడం శుభపరిణామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి, తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించాలని ఆయన కోరారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

**వేమనపల్లి, మార్చి 15, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని సర్పంచ్ ఒడిల కళ్యాణి సుధాకర్ అన్నారు. ఆదివారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ముల్కలపేట గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి చేస్తున్న కృషిని గుర్తించి, ఈ యొక్క 99 రోజుల ప్రగతి ప్రణాళికలో మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని వారి సేవలు కొనియాడుతూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలే శైలజ కిరణ్, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు బుర్రి రమేష్, పాల్గొన్నారు.



### క్యాతన్‌పల్లి ప్రజా తీర్పును గౌరవించి

# చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలి

**క్యాతన్‌పల్లి, మార్చి 15, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ ఎన్నికల్లో క్యాతన్‌పల్లి ప్రజలు ఇచ్చిన తీర్పును ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక మంత్రి వివేక్‌లు గౌరవించి, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని చెన్నూర్ మాజీ ఎంఎల్ఏ, మంచిర్యాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. రామకృష్ణాపూర్ పోలీసులు నమోదు అక్రమంగా కేసులు బనాయించి జైలు పంపగా, మంచిర్యాల జిల్లా కోర్ట్ కండిషన్ బెయిల్ మంజూరు చేసిందని, ఆదివారం రెండోసారి పోలీస్ స్టేషన్‌లో హాజరై సంతకం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ అండ్ సీపిఐ పార్టీల కూటమికి 14 సీట్లు, కాంగ్రెస్ పార్టీకి 7 సీట్లు ఇచ్చారని అన్నారు. అధికార పార్టీ అన్యాయంగా, వక్ర మార్గంలో క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని, ఎన్నికను వాయిదా వేసే కుట్రలో భాగంగా మున్సిపాలిటీ కార్యాలయంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద అల్లర్లు సృష్టించి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి జైలు పంపారని అన్నారు. ఎన్నిక విషయంలో కోర్ట్ ఇచ్చిన మూడు వారాల గడువులోగా ఎన్నికలు నిర్వహించి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని ఎలక్షన్ కమిషన్ అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో మూల రాజిరెడ్డి, రామిడి లక్ష్మి కాంత్, రాకేష్, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ జాడి శ్రీనివాస్, రామిడి కుమార్, మాజీ కౌన్సిలర్ లు అనిల్ రావ్, జిలకర మహేష్, రెవెల్లి ఓదెలు, మేడిపల్లి సంపత్, బండారి సూరి బాబులు పాల్గొన్నారు.




## వ్యాయామం ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చి 15, ప్రభాతవార్త**

వ్యాయామం, శారీరక శ్రమ ప్రతి ఒక్కరికి దైనందిన జీవితంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో భాగంగా నిర్వహించిన ఫైనల్ పోటీలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని, ఒక్కొక్కసారి నిర్ణీత పని వేళలను మించి పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ తరుణంలో రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. వ్యాయామం, యోగ, క్రీడలు ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని తెలిపారు. కార్యాలయాలలో పని ఒత్తిడి దృష్ట్యా శారీరక శ్రమ లేకుండా పని చేయడంతో 40 సంవత్సరాల వయసుకే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగులకు శారీరక శ్రమ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**తాండూర్, మార్చి 15, ప్రభాతవార్త :**

మండలంలోని మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు రాజిరెడ్డి, భరత్ లను ఆదివారం సన్మానించారు. ప్రజా ప్రణాళిక ప్రగతి పాలనలో భాగంగా సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో సెక్రటరీ రంజిత్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ

**మంచిర్యాల, మార్చి 15, ప్రభాతవార్త**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. దివంగత కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే నివాసం వద్ద ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొని ముస్లిం మహిళలకు పండుగ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా సురేఖమ్మ మాట్లాడుతూ.. ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ పూట పేద ముస్లిం కుటుంబాలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ఈ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, పలువురు కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోయపల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

**తాండూర్, మార్చి15, ప్రభాతవార్త :**

మండలంలోని బోయపల్లి గ్రామంలో ఆదివారం మాసాడి రామయ్య స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ మాట్లాడుతూ క్రీడలు శారీరధారుఢ్యానికి మానసికొల్లాసానికి, క్రీడాకారుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోవటం సహజమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సిరంగి శంకర్, మాసాడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ సూరం రవీందర్ రెడ్డి, కాసిపేట సర్పంచ్ ముదం వనజ, ఉప సర్పంచ్ నల్లాల మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసాడి తిరుపతి, సుందిళ్ల భూమయ్య, రౌతు వెంకటేశం, గోవర్ధన్, చిలుముల కృష్ణదేవరాయలు, మాసాడి ప్రభాకర్, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి హాజరైన నాయకులు

### సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాలుష్య ప్రభావిత గ్రామాలను తరలించి

# పునరావాసం కల్పించాలి

★ ఎస్‌టిపిపి అధికారులు కాలుష్య నివేదికలను బహిర్గతం చేయాలి ★ పెగడపల్లి గ్రామ ప్రజల డిమాండ్

జైపూర్, మార్చి 15, ప్రభాతవార్త

జైపూర్ మండల కేంద్రంలో సింగరేణి యజమాన్యం ఏర్పాటు చేసిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాలుష్య ప్రభావిత గ్రామాలను తరలించి పునరావాసం కల్పించాలని పెగడపల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఎస్.టి.పి.పి వల్ల ఎలాంటి కాలుష్యం జరగడం లేదని అధికారులు విడుదల చేసిన ప్రెస్ నోట్‌ను వ్యతిరేకిస్తూ ఆదివారం పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఆవేదన వ్యక్తం చేశారు. పెగడపల్లి గ్రామాన్ని ఆనుకొని పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడంతో గాలి, నేల, నీరు కలుషితం అవుతుండడంతో పిల్లలు, పెద్దలు తీవ్ర అనారోగ్యం పాలు అవుతున్నారని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గును మండించడంతో వెలువడే బూడిద ఇండ్లు, పరిసరాలపై దూళి (స్లై యాష్) చేరడంతో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆస్తమా, దీర్ఘకాలిక ఇతర వ్యాధుల బారిన పడుతున్నామని అన్నారు. బూడిద ద్వారా వాయు కాలుష్యానికి ప్రజలతో పాటు మొక్కలు, పశువులు రోగాల బారిన పడుతున్నాయని అన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ప్లాంటులో నడిచే భారీ యంత్రాల శబ్దానికి గ్రామస్తులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నట్లు తెలిపారు. ఎన్టీపీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, పెగడపల్లి గ్రామ సంక్షేమాన్ని గాలి కొదిలేశారని అన్నారు. ప్లాంట్ ప్రభావిత గ్రామాలను వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన కాలుష్య నివేదికలను సింగరేణి పవర్ ప్లాంట్ అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.





ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

## నూతన హాస్పిటల్ ప్రారంభం

భైంసా, మార్చి 15, ప్రభాతవార్త:

భైంసా పట్టణంలో డాక్టర్ కాశీనాథ్ నూతనంగా ఏర్పాటు చేసిన మమతా క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భైంసా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పట్టణంలో ఇలాంటి ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ఎంతో అవసరమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువలో నాణ్యమైన చికిత్స అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ.. మమతా క్లినిక్ ద్వారా సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద పరిష్కారం

### - మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో వైద్య శిబిరం

మందమర్రి, మార్చి 15, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ ప్రాంగణంలో ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరం ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో జరుగనుంది. ఆయన హైదరాబాద్‌లోని మాతా రెసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదకు చెందినవారు. ఈ శిబిరంలో వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద పద్ధతిలో వైద్య సలహాలు, చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ఇంతకు ముందు ఈ వైద్య శిబిరానికి హాజరైన వారు, అలాగే కొత్తగా వైద్యం పొందదలచిన వారు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## అడవులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

జన్నారం, మార్చి 15, ప్రభాతవార్త

జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాల విద్యార్థులకు అటవీశాఖ అధికారులు అడవులపై అవగాహన కల్పించారు. వన దర్శిని కార్యక్రమంలో భాగంగా ఇందనపల్లి రేంజ్ పరిధిలో విద్యార్థులు పర్యటించగా అడవుల ప్రాముఖ్యత, వాటి రక్షణ, వాటి ఉపయోగం వీటితోపాటు వన్యప్రాణుల రక్షణను మన బాధ్యత వంటి విషయాలను వివరించారు. అడవుల రక్షణ వల్ల కలిగే పలు ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి హనుమంతరావు, పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి, మహేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### కోసిని గ్రామ పంచాయతీ

## మల్టీ పర్పస్ వర్కర్స్‌కు సన్మానం

కాగజ్‌నగర్ రూరల్, మార్చి 15, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో ప్రజా పాలన – పల్లె ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్‌ను గ్రామ సర్పంచ్ వాసాకే పుల్లాబాయి ఘనంగా ఆదివారం సన్మానించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడంలో మల్టీ పర్పస్ వర్కర్స్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాల్లో వారు చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ వాసాకే పుల్లాబాయి సూచించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ నగేష్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ పుల్లాబాయి



సేంద్రియ ఎరువును వివరిస్తున్న సర్పంచ్ కరిపె రవళి విలాస్

## చెత్త నుంచి సేంద్రీయ ఎరువు తయారీ

సారంగాపూర్, మార్చి 15, ప్రభాతవార్త:

మండలంలోని జాం గ్రామంలో చెత్త నుండి సేంద్రీయ ఎరువును తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ కరిపె రవళి మాట్లాడుతూ.. గ్రామంలో సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసి నాణ్యమైన సేంద్రీయ ఎరువును తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎరువును పంట పొలాల్లో వాడటం వల్ల అధిక దిగుబడి రావడమే కాకుండా, భూసారం పెరుగుతుందని వివరించారు. బయట మార్కెట్‌లో కిలో రూ. 30 వరకు పలుకుతున్న ఈ ఎరువును, గ్రామ రైతులకు కేవలం రూ. 10లకే అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ప్రతి 45 రోజులకు ఒకసారి ఈ ఎరువు తయారవుతుందని, రైతులు ఏదాది పొడవునా ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చని సూచించారు. సేంద్రీయ ఎరువులతో పండించిన ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. జాం గ్రామ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపె విలాస్, పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు

సారంగాపూర్, మార్చి 15, ప్రభాతవార్త:

మండలంలోని బీరవెల్లి, దని, గోపాల్‌పేట్ గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంపీడీవో లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనలో నిరంతరం శ్రమిస్తున్న వర్కర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో పారిశుధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వారి సేవలను గుర్తిస్తూ అధికారుల సమక్షంలో వర్కర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి వ్యక్తిగత రక్షణ, ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక హెల్త్ కిట్లు అందజేశారు. విధి నిర్వహణలో కార్మికులు తమ ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అజీజ్ ఖాన్, సర్పంచులు గంగారెడ్డి, బడి పోతన్న, బ్యాగారి గంగవ్వ పాల్గొన్నారు.



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎంపీడీవో లక్ష్మీకాంత్, సర్పంచులు

## 17న కెరమెరి వారసంత వేలం

**కెరమెరి మార్చ్ 15 ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ పరిధిలో జరిగే వారసంత 2026-27 సంవత్సరాముగాను వారసంత వేలం పాటను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు ఆధ్వర్యంలో ఉదయం 11:00 గంటలకు జరుగుతుందన్నారు. అదే రోజు ధరావత్ స్వీకరణ, అనంతరం వారసంత వేలంపాట ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు. కెరమెరి గ్రామపంచాయతీలోని ఏజెన్సీ ప్రాంతానికి చెందిన గిరిజనులకు మాత్రమే ఈ వేలంపాటలో అర్హులని తెలిపారు.



కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

## పంచాయతీ అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర

### కార్మికులకు సన్మానం..

**కెరమెరి, మార్చి 15, ప్రభాతవార్త:**

కెరమెరి గ్రామపంచాయతీ అభివృద్ధి లో పంచాయతీ కార్మికులే కీలక పాత్ర పోషిస్తున్నారని సర్పంచ్ పెందూర్ ఆనంద్ రావు అన్నారు ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం కెరమెరి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులను శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వారికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పారిశుద్ధంలో వారు విశేషంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆత్రం రాజ్ కుమార్, బామ్నే శ్రీకాంత్, రాథోడ్ శ్రీకాంత్, గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్, కారోబార్ వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది నరేష్, సంతోష్, గోపి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికులకు సన్మానం

**మందమర్రి రూరల్, మార్చి 15, ప్రభాతవార్త**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజులు) కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు మండలంలోని శంకరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న ఎన్పీహెచ్ డబ్ల్యు సిబ్బందిని సర్పంచ్ పెరుమళ్ళ వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు మెరుగు పరిచినందుకు గాను కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి శానిటేషన్ కిట్లు అందజేశారు. అనంతరం పిహెచ్సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ కుమార్, ఆశా కార్యకర్త తార, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి

### - దేగాం సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి

**భైంసా, మార్చి 15, ప్రభాతవార్త:**

గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని దేగాం సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి కొనియాడారు. భైంసా మండలంలోని దేగాం గ్రామంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం పంచాయతీ సిబ్బందితో పాటు పారిశుధ్య కార్మికులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కార్మికులకు శాలువాలు కప్పి గౌరవించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, గ్రామం స్వచ్ఛంగా ఉండటంలో పారిశుధ్య కార్మికులే కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఎండనక, వాననక వారు పడుతున్న కష్టాన్ని గుర్తించి సత్కరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది కృషి ఎంతో ఉందని, వారి సేవలను గుర్తించడం గర్వకారణంగా భావిస్తున్నట్లు చెప్పారు.



వైద్య పరీక్షలు చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ డా.అనిత



మాట్లాడుతున్న డా. కొత్తపల్లి శ్రీనివాస్

# మున్సిపల్ కార్మికులకు ఆరోగ్యపరంగా అండగా ఉంటాం

### - డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ - మున్సిపల్ ఆధ్వర్యంలో కార్మికులకు పీపీఈ కీట్ల పంపిణీ

**కాగజ్‌నగర్ రూరల్, మార్చి 15, ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికులకు ఆరోగ్యపరంగా అండగా ఉంటామని డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణం శుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల రక్షణ కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ షహీన్ సుల్తానా, వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత, కమిషనర్ బి. తిరుపతి,డా. కొత్తపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత తోటి కౌన్సిలర్లకు, మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, విధి నిర్వహణలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. అనంతరం డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతు పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్మికుడు తమ ఆరోగ్య పట్ల అవగాహన కలిగి ఉండాలని, మున్సిపాలిటీ అందించిన పీపీఈ కిట్లను తప్పనిసరిగా ధరించి తమను తాము ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుకోవాలని, భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ డి. ప్రణీల్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం. శంకర్, డీఎంసీ మోతిరామ్, టీఎంసీ ఉషా, సి.ఓ రేణుక, మున్సిపల్ సిబ్బంది మరియు డా. శేషగిరిరావు, డా. రమ్య కిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్‌పిడబ్ల్యూ సిబ్బందికి సన్మానం

**జన్నారం, మార్చి 15, ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీలో ఎమ్‌పిడబ్ల్యూ సిబ్బందికి పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. అలాగే సిబ్బందికి గ్లూకోజ్ డి పౌడర్, వాటర్ బాటిల్, టోపీలను పంపిణీ చేశారు. వేసవి కాలం కావున ఎండలో పని చేస్తున్నప్పుడు దప్పిక కోసం వాటర్ బాటిల్ మీ వెంటే ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, పంచాయతీ కార్యదర్శి రాహుల్, ఉప సర్పంచ్ అప్పాల జలపతి, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### - ప్రెస్‌మీట్‌లో బాధితుడి విజ్ఞప్తి

**జన్నారం, మార్చి 15, ప్రభాతవార్త**





కులం పేరుతో దూషిస్తూ తనపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన నస్పూరి మోసి పోలీసులను కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. గత నెల ఫిబ్రవరి 16న రాత్రి రేండ్లగూడ గ్రామానికి చెందిన అల్లం రవి తన సోదరుడితో కలిసి తన ఇంటికి వచ్చి తనపై దాడి చేశారని, కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా తిట్టారని తెలిపారు. ఈ ఘటనపై మరుసటి రోజు జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, అల్లం రవిపై కేసు నమోదు చేసినప్పటికీ నెల రోజులు గడిచినా ఇప్పటి వరకు అతడిని అరెస్టు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడి వల్ల తన కుటుంబానికి ప్రాణ భయం ఉందని పేర్కొంటూ వెంటనే అతడిని అరెస్టు చేసి తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. ఈ సమావేశంలో మోసి భార్య, కుమారుడు, కూతురు, ఆయన తల్లి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

**లక్షెట్టిపేట, మార్చి 15, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎన్నో లేనివని సర్పంచ్ లింగంపల్లి లతా వెంకటేష్ అన్నారు. ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా అంకత్ పల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి చేస్తున్న కృషిని గుర్తించి, ఈ యొక్క 99 రోజుల ప్రగతి ప్రణాళికలో మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని వారి సేవలు కొనియాడుతూ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకత్ పల్లి గ్రామ సర్పంచ్ లతా వెంకటేష్, ఉపసర్పంచ్ గణవేని పోచ్ కుమార్, కార్యదర్శి ప్రదీప్, వార్డు సభ్యులు గణవేని మోనిక, వెంబడి సాయి కుమార్, చాతరాజు శ్రీనివాస్, వెంబడి తిరుపతి, ఘన వేణి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**చెన్నూరు, మార్చి 15, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బన్సీలాల్, ఎస్ఐలు శ్యామ్, సుబ్బారావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిందని పేర్కొన్నారు.

